# సమాజానికి ఉపయోగ పడే మంచి పనులు.

నేను సమాజానికి ఉపయోగ పడే పనులు మా పాఠశాలలో చేశాను. గ్లోబల్ వార్మింగ్ గురించి బి.బి.సి ద్వారా తెలుసుకొన్నప్పుడు, పాఠశాలలో మా తరగతి విద్యార్థులు అందరూ కలసి మా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటాము, మరియు ఎనర్జీ పొదుపు గురించి కొన్ని ముఖ్యమైన సూచనలను పాఠశాల అందరి విద్యార్థుల ద్వారా సందేశం పంపాము.

నేను చిన్మయానంద మిషన్ ద్వారా అనాథ పిల్లల కోసం అందరికీ గ్రీటింగ్ కార్డ్ చేసి, వాటిని అమ్మి, వచ్చిన డబ్బుని మా సేవికాకు అనాథ పిల్లల కోసం ఇచ్చాను.

నేను భారతదేశంలో జరిగిన సునామి [2004], కాష్మీర్ భూకంపం [2005] కోసం టీ.కే.ఎస్ ద్వారా 10 దీనార్లు ఇచ్చాను.

ఇవి నేను చేసిన పెద్ద సమాజ సేవలు. ఇంకా ఎన్నో సేవలు చేయాలని అనుకుంటున్నాను.

- సుభాష్
VIII-C
డి.పి.ఎస్.
కువైత్.

## మీకు నచ్చిన పిల్లల పుస్తకాలు ఏవి?

పిల్లల పుస్తకాలు అనగానే నాకు గుర్తొచ్చేది చందమామ, టింకిల్, హ్యారీ పాటర్, టిన్‌టిన్ ఇంకెన్నో.

నాకు చందమామ ఎందుకు ఇష్టం అంటే చందమామలో అన్ని రకాల కథలు ఉంటాయి. వీటితో మనం పురాణం గురించి తెలుసుకోవచ్చు.
'టింకిల్' అనగానే పిల్లలు నిద్ర లేచి "ఎక్కడుంది" అని అడుగుతారు. ఇది ఎన్నో భాషల్లో ప్రచురించబడినది. టింకిల్‌లో మనం పంపించిన ప్రశ్నలకు అంకుల్ పాయ్ జవాబులు పంపుతాడు. దీంట్లో పిల్లల పద్యాలు కూడా ప్రచురించబడతాయి. దీంతో పిల్లలకు వాళ్ళ పద్యాలు కూడా ప్రచురించాలని ప్రేరణ వస్తుంది.

హ్యారీ పాటర్ పుస్తకాన్ని అందరికీ తెలిసిన జే.కే. రౌలింగ్ రాసింది. ఇది ఒక సాహస కథ. దీంట్లో ఏడు భాగాలు ఉన్నాయి. హ్యారీ పాటర్ శత్రువు వోల్డెమార్ట్.

టిన్‌టిన్ అనే ప్రాత్రను హెర్జ్ కనిపెట్టారు టిన్‌టిన తన యాత్రల్లో ప్రయాణించేటప్పుడు ఎన్నో సమస్యలను పరిష్కరించాడు. టిన్‌టిన్ యొక్క పెద్ద శత్రువు రాస్టాపోపులస్.

పుస్తకాలు చదివితే జ్ఞానము పెరుగుతుంది మరియు మెదడుకు శాంతి వస్తుంది.

- సురేష్

మీ పాఠశాలలో స్నేహితులు సరదాలు గురించి వ్రాయండి.

మా పాఠశాల పేరు డి. పి. ఎస్. నాకు పాఠశాలకు వెళ్లడం అంటే ఎంతో ఇష్టం. పాఠశాలలో నేను మరియు నా స్నేహితులు విరామ సమయంలో జోక్స్ చెప్పుకుంటాం. కొన్నిసార్లు స్నాక్స్ త్వరగా తినేసి మా స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఫుట్‌బాల్ ఆడడానికి వెళ్తాం. మా తరగతి లో పాఠాలు అయిపోయాక మేము గార్డెన్ కు వెళ్లి మా ఉపాధ్యాయులతో దాగుడు-మూతలు ఆడుకుంటాం.
తరగతి చివరి రోజున మా పాఠశాలలో పార్టీ ఉంటుంది. పార్టీ లో మా తరగతి ~~[illegible]~~ పిల్లలు క్రికెట్ ఆడుకుంటాం.

మా ఉపాధ్యాయులు కొన్ని పోటీలు కూడా నిర్వహిస్తారు. గెలిచిన వారికి ఒక బహుమతి ఇవ్వబడుతుంది. ఇవే మా పాఠశాలలో సరదాలు.

- సుధీష్
VIII C
డి.పి.ఎస్
కువైత్